

ఎవరిది తప్పు?

శిరిపురపు
సీతాలక్ష్మీనాయుడు

అనగా అనగా ఓ రాజారావు. అతను పెద్ద దేశానికి రాజు కాదు గాని....ఓ పెద్ద గవర్నమెంట్ ఆఫీసులో ఓ చిన్న గుమస్తా.

అతనికి ఏడుగురు భార్యలు, ఏడుపదుల డెబ్భయి మంది సంతానమూ లేరు గాని .... ఓ లక్షణమైన భార్య (సావిత్రి), సలక్షణమైన ఇద్దరు పిల్లలు.... (చిన్న + చంటి) వున్నారు.

రాజారావు చాలా జాగ్రత్తయిన మనిషి అని - ఆఫీసులోను, అతని అద్దె ఇంటి చుట్టుప్రక్కలున్న వాళ్ళు, వాళ్లింటి పాల మనిషి, చాకలి, ఖాతాకొట్టు షావుకారు అనుకుంటుంటారు. అతను ఇద్దరు పిల్లల తరువాత ఆపరేషన్ చేయించుకొన్నప్పుడు కూడా వాళ్లంతా ఆ మాట మరోసారి అనుకున్నారు. సరే! ఈ అనుకోవటాలు వదిలేసి మన కథకొస్తే....మన కథకి కావలసినవాళ్లు.... రాజారావు ఆఫీసువాళ్లు పాలమనిషి, ఖాతాకొట్టు షావుకారు కాదు ..., కేవలం రాజారావు భార్య సావిత్రి, రాజారావు, వాళ్ల ఇద్దరి సంతానం. పెద్దోడు చిన్న (వయస్సు 3 సంవత్సరాలు). చిన్న పిల్ల చంటి (వయస్సు సంవత్సరం పైన రెండు సంవత్సరాలలోపు).

ఇక కథకొస్తే........

*

వరండాలోని మంచం మీద అడ్డంగా పడుకొని

ఆకాశంలోని మబ్బులవైపు చూస్తూ ఏదో తనలో తానే గొణుక్కుంటున్నాడు చిన్న. వాడి పసి ముఖంలో ఏదో అస్పష్టమైన బాధ.

ఇంటిలో నుంచి నవ్వులు వాడికి వినిపిస్తున్నాయి. ఇంటిలో మంచం మీద కూర్చొని ఒడిలో చంటిని కూర్చుండబెట్టుకొని ఆడుకుంటున్నాడు రాజారావు. చంటిది తన ముక్కు గిల్లుతుంటే తను పులిలా గాంద్రు గాంద్రు మంటున్నాడు. దానికి చంటిది జడుచుకున్నట్లు కళ్లు మూసి పకపకా నవ్వుతూంది. నేలమీద కూర్చొని మంచం మీద ఒక చేయి పెట్టి దానిని ఒత్తుగా తలవాల్చి ఆ వినోదాన్నంతా పెద్ద కళ్ళతో చూస్తూంది సావిత్రి. భర్త పులి వేషానికి కూతురు నవ్వులకు ఆమె ఉండి ఉండీ నవ్వుతూంది.

బయట చిన్న ఆ నవ్వుల శ్రుతి పెరుగుతున్న కొద్దీ అసహనంగా అటూ ఇటూ కదులుతున్నాడు.

ఆ వెనుక ఉండలేక లేచి ఇంటిలోని కెళ్ళాడు.

చంటిదాని వినోదంలోపడి వీడి రాకనే గుర్తించలేదెవరూ.

ఈసారి కాస్త గట్టిగానే గిల్లినట్లుంది చంటి.

రాజారావు పులివేషం మానేసి ముక్కు పట్టుకొని బాధగా మూల్గాడు.

ఆ అవస్థ చూసి గట్టిగా నవ్వింది సావిత్రి.

చిన్న తను కూడా నవ్వాడు.

అప్పుడు చూసింది సావిత్రి. చిన్నను తన దగ్గరకు పిల్చుకొని "చంటీ! అన్నిగాడిని గిల్లమ్మా" అని చిన్న ముక్కు చంటికి అందించింది.

అది పరమానందంగా గిల్లింది.

ముక్కు వదిలేసి "భలే! భలే" అని చప్పట్లు కొడుతూ నవ్వాడు రాజారావు. సావిత్రి నవ్వింది.

చిన్నకు ముక్కు నొప్పిగా వున్నా నవ్వాడు.

ఆ ప్రోత్సాహంతో మరోసారి గిల్లింది చంటి.

సావిత్రి రాజారావులు మరోసారి నవ్వారు. చిన్న నవ్వలేదు. ముక్కు తడుముకున్నాడు బాధగా.

మూడోసారి గిల్లింది చంటి. మూడోసారీ నవ్వారు సావిత్రి, రాజారావు. చిన్న ముక్కుపట్టుకొని 'అమ్మ అని అరిచాడు బాధగా.

మరోసారి గిల్లబోయింది చంటి. విసురుగా ఆ చేతులను తోసేసాడు చిన్న. ఆ ఊపుకు వెల్లకిలా పడింది చంటి. పడటమేంటి – ఆరున్నొక్క రాగమెత్తుకుంది.

"వెధవా! అలాగేరా తోసేస్తావు? కొత్తే బుర్ర వాచిపోను." చెయ్యెత్తి చిన్నను కొట్టబోయాడు రాజారావు.

ప్రక్కకు లాగేసి చిన్నను దగ్గరకు తీసుకొంది సావిత్రి, 'ఎందుకురా తోసేశావు చూడు చంటి ఎలా ఏడుస్తుందో' లాలనగా అంది.

"మరి నా. ..ము....ము....ముక్కు గిల్లలేదేం" ఉక్రోషంగా అన్నాడు చంటి.

"ము....ము....వెధవకి నత్తొకటి. నీకంటే చిన్నదనుకొన్నావా పెద్దదనుకున్నావా! కొండ ముచ్చు వెధవా. పో" తోసివేశాడు రాజారావు.

"పె....పెద్దదే" అనేసి నిరసనగా అక్కడ నుంచి వెళ్ళిపోయి బయట వరండా మీద మంచంపై పడుకున్నాడు చిన్న.

ఆ వెనుక తండ్రి చేత తల్లి చేత బోలెడు బ్రతిమాలించుకొని, నానా వేషాలు వేయించి చూసుకొని ఆ వెనుక ఏడుపు ఆపింది చంటి. మళ్లీ వాళ్ళ ముగ్గురూ ముక్కు గిల్లటం పులివేషం ఆటలో పడిపోయారు.

వాళ్ళ నవ్వులు బయట మంచం మీద పడుకొన్న చిన్నకు వినిపిస్తూనే వున్నాయి. వాడు మంచంలోకి తల దూర్చేసి ఏడుస్తున్నాడు నిశ్శబ్దంగా.

*

ఆఫీసు నుంచి ఇంటిలోని కడుగుపెట్టగానే రాజారావుకు కనిపించిన దృశ్యం ద్వారానికి ప్రక్కనే పడుకొని దొర్లుతూ ఏడుస్తున్న చిన్న. రాజారావుని చూడగానే వాడు మరింత స్వరం పెంచేసి మరింత ఉధృతంగా దొర్లటం మొదలు పెట్టాడు.

"ఏంరా! ఏం! ఎందుకేడుస్తున్నావ్!"

సమాధానంగా మరింత ఏడుపు....మరింత దొర్లటమూ.

"వాడినేం అడక్కండి! వొట్టి అల్లరి వెధవ. ఉదయంనుంచి ఒకటే ఏడుపు. ఏడవనీయండి! అబ్బా! బుర్ర పిచ్చెక్కిస్తున్నాడు" ఏడుస్తున్న చిన్నకి కాస్తంత దూరంలో కూర్చొని చంటికి పాలు పడుతున్న సావిత్రి అంది.

"ఇంతకీ ఏం జరిగింది."

లుంగీ కట్టుకుంటూ అడిగాడు రాజారావు.

"ఏముంది! పాత పాటే! దీనికి పాలు పడుతుంటే వాడికీ కావాలని వచ్చాడు. వద్దంటే ఏడుపు. రండి అన్నం తిందురు."

వంటింటి లోనికి వెళ్ళిపోయింది చంటిని తీసు

చోడవరపు సత్యవతీదేవి

తెలుగునాట పద్య కవిత్వానికి కాలదోషం పట్టిందని పద్య కవిత్వం చదివే దిక్కులేకుండా పోతున్నదని ఎందరో వాపోతున్నారు. అందులో నేడు నవలలు, కథలు రాసే వనితలే అధికంగా కనిపిస్తున్నారు కాని కవిత్వం చెప్పే వనితలు కరువయ్యారు. అటువంటివారు అక్కడక్కడా వున్నా వారిలో ఏ ఒకరిద్దరో తప్ప తక్కినవారు పైకి రాలేక మరుగున పడిపోయారు. వారిలో శ్రీమతి చోడవరపు సత్యవతీదేవి ఒకరు.

1910 అక్టోబరు 9న మచిలీపట్నంలో జన్మించిన సత్యవతీదేవి స్వయంకృషితో మాతృభాషలోనే కాక హిందీలో కూడా పాండిత్యం సంపాయించారు. 1921లో చోడవరపు రాఘవాచారితో ఆమె వివాహం జరిగింది. 1935లో వారి జీవితాలను విషాదమయం చేస్తూ వారి పిల్లలిద్దరూ మరణించారు. ఆ దుఃఖం మరవడానికి, భర్త ప్రోత్సాహంతో ఆమె కవితా వ్యాసంగం చేపట్టారు. విశ్వనాథ సత్యనారాయణ గారి ప్రోత్సాహంతో 'తొలకరి జల్లు' అనే ఖండ కావ్యాన్ని రచించారు. అప్పటినుంచి అనేక రచనలు చేశారు. వాటిల్లో పేర్కొనదగినవి– 'పల్నాటి మాంచాల', 'మల్లికార్జున శతకము' మొదలైనవి. సుమధురమైన కవనపాటవం గల ఈ కవయిత్రి రాసిన అనేక రచనలు అముద్రితాలుగా వున్నాయి. కవయిత్రుల రచనలకి నేడు కాలదోషం పట్టిందనడానికి ఇంతకన్న నిదర్శనం ఏం కావాలి!

—ఈ. వి. రాజ్యలక్ష్మిదేవి

లండన్ విశ్వవిద్యాలయంలో ఎలక్ట్రాన్ మైక్రోస్కోప్‌లో కృషిచేసిన ఏకైక వనిత - భారతీయ వనిత కావడం - అందులోనూ తెలుగు వనిత కావడం-విశేషం. అటువంటి ఘనమైన విశేషాన్ని సాధించిన వనిత-శ్రీమతి నివేదిత మల్లెల.

నివేదిత గుంటూరు జిల్లాలోని తురుమెళ్ళ గ్రామంలో జన్మించారు. వరంగల్ ఆర్ట్స్ అండ్ సైన్సు కళాశాల ద్వారా బి.ఎస్సి, ఎన్‌టమాలజీలో విక్రమ్ విశ్వవిద్యాలయం ద్వారా ఎం.ఎస్సి పట్టం పొందారు. ఆ తర్వాత కొంతకాలం వరంగల్లు కాకతీయ వైద్యకళాశాలలో పేథాలజీ విభాగంలో రిసెర్చి అసిస్టెంటుగా పనిచేశారు. 1970 లో వరంగల్ సి. కె. ఎమ్. ఆర్ట్స్ అండ్ సైన్సు కళాశాలలో జువాలజీ లెక్చరర్‌గా చేరారు. ఇంగ్లండులో ఉన్నత విద్య అభ్యసించి వచ్చిన తరువాత ప్రస్తుతం ఆమె ఆ కళాశాలలోనే ఉద్యోగం చేస్తున్నారు.

శ్రీమతి నివేదిత 1973 లో తొలిసారిగా భర్త ఉద్యోగరీత్యా ఇర్లండుకు వెళ్ళారు. అప్పట్లోనే ఆమె అక్కడ రిసెర్చి సీటు కోసం ప్రయత్నించారు కాని అక్కడ సదుపాయాలు తక్కువగా వుండడం వల్ల రిసెర్చి చెయ్యడానికి తగిన అవకాశం లభించ లేదు. 1974 లో స్వదేశానికి తిరిగివచ్చారు. ఆ తరవాత రెండేళ్ళకి భర్త చదువు, ఉద్యోగ రీత్యా ఇంగ్లండు ప్రయాణమవడంతో నివేదిత కూడా ఆ దేశం వెళ్ళారు. ఈసారి ఆమె లండన్ విశ్వవిద్యాలయంలో రిసెర్చి సీటు సంపాయించారు. సాధారణంగా నాలుగేళ్ళు పట్టే ఆ పరిశోధనలు ఆమె మూడుసంవత్సరాలలోనే పూర్తిచేసి డాక్టరేటు పట్టం పొందడం మరొక విశేషం!

ఇంగ్లండులో తన అనుభవాలను ముచ్చటిస్తూ- ''అక్కడ పిల్లలకూ, పెద్దలకుమల్లేనే స్వతంత్ర భావాలు ఎక్కువ. తల్లిదండ్రులు కూడా అందుకు బాగా దోహదం చేస్తారు. పదేళ్ళ పిల్లల దగ్గర్నుండి

డాక్టర్ నివేదిత

సెలవుల్లో చిన్నచిన్న పనులు చేసి డబ్బు సంపాయిస్తారు. 15, 16 ఏళ్ళ వయసు వచ్చేసరికి తల్లిదండ్రులపై ఎటువంటివాటికీ ఆధారపడరు. చాలామంది ఎవరంతటవారు సంపాయించి చదువుకుంటారు. అక్కడి విద్యా విధానం కూడా దేశ పరిస్థితులకూ, అవసరాలకూ తగినట్లుగా వుంటుంది. మరో సుగుణమేమంటే అక్కడ ఎవరి పనులు వాళ్ళే చేసుకుంటారు. పనిమనుషులను పెట్టుకోవడమంటే చాలా ఖరీదుతో కూడిన పని. చిన్నచిన్న పనుల దగ్గర్నుంచి నామోషీ పడకుండా వాళ్ళే చేసుకుంటారు. అనవసరమైన కాలక్షేపం కబుర్లతో కాలం వృథా చెయ్యరు.

''అక్కడి స్త్రీలకు స్వేచ్ఛ, సమానత్వమూ, ఆర్థిక స్వాతంత్ర్యమూ చాలా ఎక్కువ. ఇంట్లో భార్యాభర్తలు, ముఖ్యంగా యువతరం కలిసే ఇంటిపనులు చేస్తూ వుంటారు. మన దేశంలో లాగా స్త్రీలు ఈ పనులు చెయ్యాలి; పురుషులు ఈ పనులే చెయ్యాలి అనేమీలేదు. అందరూ అన్ని పనులూ చేస్తారు. మగ నర్సులు కనబడ్డట్టుగానే అక్కడ అంబులెన్స్ డ్రైవర్లలో చాలామంది ఆడవారు కనబడతారు. ఉద్యోగాలు చేసే స్త్రీలు మాత్రం పిల్లలు పుట్టిన తర్వాత ఆ పిల్లలకి ఐదారేళ్ళు వచ్చేవరకూ ఉద్యోగం మానేస్తారు. ఆ తరువాత మళ్ళా ఉద్యోగంలో చేరతారు. ఐదారేళ్ళ లోపు పిల్లల్ని వదిలి వెళ్ళడం చట్టరీత్యా నేరం. స్త్రీ, పురుషులు ఉద్యోగంలో ఉండి తమ కాళ్ళ మీద నిలబడగలిగినప్పుడే వివాహం చేసుకుంటారు. అక్కడ వరకట్నం ప్రసక్తే లేదు'' అని చెప్పారు నివేదిత.

ఆమె పరిశోధనలు జరిపిన ఎలక్ట్రాన్ మైక్రోస్కోప్‌తో మామూలు లైట్ మైక్రోస్కోప్‌తో కనిపించని వివరాలు కూడా కనిపిస్తాయి. ఈ మైక్రోస్కోప్‌తో బాక్టీరియా కంటె సూక్ష్మమైన వైరస్‌లను కూడా చూడవచ్చును. క్రిమికీటకాలలో ప్రతి కణంలోని వివరాలను క్షుణ్ణంగా పరిశీలించవచ్చును. క్రిమికీటకాలు పుట్టుక నుంచి క్రమంగా పొందే అభివృద్ధిని, కణాల మార్పులనూ పరిశీలించడంలో పరిశోధనా వ్యాసం సమర్పించి ఆమె డాక్టరేట్ పట్టం పొందారు. అదే సూత్రాన్ని ప్రాథమిక పరిశోధనగా తీసుకుని తెగులు నివారణ నుంచి కాన్సర్ వరకూ పరిశోధనలు జరపవచ్చును. 'ఈ సదుపాయాలు ప్రస్తుతం మన దేశంలో లేక పోయినా త్వరలో లభించగలవనీ, అప్పుడు తను పొందిన శిక్షణ వృథాపోకుండా తప్పకుండా ఉపయోగపడగలద'న్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు నివేదిత.

''వరంగల్లులో నేను ఉద్యోగం చేస్తున్న కళాశాలలో గానీ, విశ్వవిద్యాలయంలో గానీ పరిశోధనాశాలను స్థాపించి ఉన్నతశ్రేణిలో పరిశోధనలు జరుపుతూ, రిసెర్చి చేసేవారికి సహాయపడాలని వుంది. ఎలక్ట్రాన్ మైక్రోస్కోప్ మన దేశంలో కూడా వచ్చినప్పుడు ఆ విధానం నేర్పి అందరికీ ఉపయోగపడేటట్లు చెయ్యాలనీ వుంది'' అన్నారు డాక్టర్ నివేదిత. □

కొని. కాళ్ళు కడుక్కోని వంటింటివైపు వెళ్ళిపోబోతూ మరోసారి చిన్నని సముదాయించబోయాడు రాజారావు.

''ఏం కావాలి! చెప్పు.''

''నాకు పంచదార నీల్లు కావాలి; పంచదార నీల్లు'' అని రాగాలు తీశాడు చిన్న.

''పంచదార నీళ్ళే తెచ్చివ్వు'' భార్యని పిలిచి చెప్పాడు రాజారావు.

''వాడితోనేంటి మీరెళ్లి అన్నం తినండి. వాడికి పాలు కావల్సొచ్చినప్పుడల్లా పంచదార నీళ్ళనే అంటాడు మీరు వెళ్ళండి.''

''పోనీ! ఆ పంచదార నీళ్ళు ఇచ్చి చూడకూడదా!''

పంచదార నీళ్ళు కలిపి తెచ్చింది సావిత్రి.

గుణుస్తూనే అందుకొని త్రాగుతూ కన్నీళ్ళ మధ్య తల్లివైపు చూశాడు చిన్న. తల్లి చంకలోని చంటి వెక్కిరిస్తూ నవ్వినట్ల నిపించింది.

అక్కడే కూర్చొని చంటికి పాలు పట్టడం మొదలెట్టింది సావిత్రి.

పంచదార నీళ్ళు త్రాగటం మానేసి తల్లివైపు చూస్తూ వుండిపోయాడు చిన్న.

అది చూసి ''ఏరా! పాలు త్రాగుతావా'' అని అడిగింది సావిత్రి.

''ఊఁ'' అని అంత లావున వూపాడు.

త్రాగటానికి ముందు కెళ్ళబోయాడు కూడా.

"కొడితే బుర్ర వాచిపోను వెధవకి. పాలు తాగుతాడట పాలు! పెద్ద ఎద్దులా వున్నావు సిగ్గు లేదూ. వెళ్ళు నాన్నతో అన్నం తిను."

ఊహించని ఆ మాటకు తట్టుకోలేకపోయాడు చిన్న. త్రాగుతున్న గ్లాసును దూరంగా విసిరేసి క్రిందపడి ఏడుస్తూ దొర్లటం మొదలెట్టాడు.

ఈలోగా వంటింటినుంచి రాజారావు పిలిస్తే అక్కడనుంచి వెళ్ళిపోయింది సావిత్రి - చంటిని తీసుకొని చిన్నను తిడుతూనే.

కొద్దిసేపు పోయాక రాజారావు టవల్‌తో చేతులు తుడుచుకుంటూ వంటింటినుంచి ముందు గదిలో కొచ్చి గదిలో మంచం మీద పడుకొనివున్న చిన్నను చూసి ఆగిపోయాడు.

మంచం మీద పడుకొని వున్న చిన్న - తల్లి బ్రాసరీని గుండెల మీద పెట్టుకొని దాని వైపు ఆబగా చూస్తున్నాడు.

రాజారావు కొయ్యబారిపోయాడు.

కొన్ని క్షణాల తరువాత తేరుకొని "ఏం రా! ఏంచేస్తున్నావు" అని అడిగాడు.

తండ్రిని చూసి బ్రాసరీని లాగేసి "పాలు" అన్నాడు చిన్న.

*

అర్ధరాత్రి ఎందుకో మెలుకువ వచ్చింది చిన్నకు. లేచి కూర్చున్నాడు మంచం మీద. ప్రక్కన చూస్తే నాన్న లేడు. ఆ ప్రక్క మంచంవైపు చూశాడు. అక్కడ తండ్రి, తల్లి వాళ్ళ మధ్య చంటి - రాణిలా ఒక కాలు తండ్రి మీద, ఒక కాలు తల్లి మీద వేసి.

ఎందుకో తెలియదుగాని వాడికి ఏడు పొచ్చింది. గట్టిగా ఏడవాలనుకున్నాడు. వాళ్ళు లేచిపోతారేమో.

వాళ్ళ మధ్య పడుకున్న చంటిని గట్టిగా గిల్లే యాలనుకున్నాడు. కాని తండ్రి లేచి తంతాడేమో.

ఏం చెయ్యకుండా వుండామంటే - ఛ ఛ ఏం బాగాలేదు ఏదో ఒకటి చెయ్యాలి.

తిరుగుతున్న టేబుల్ ఫ్యాన్ కనిపించింది. స్విచ్ నొక్కి ఆపేశాడు. వచ్చి మంచం మీద నంగనాచిలా పడుకొండిపోయాడు.

కొన్ని నిముషాల తరువాత నాన్న, అమ్మ చంటి అందరూ లేచిపోయారు. "ఫేనెలా ఆగి పోయింది రిపేరా! కరెంట్ ఫెయిలా బెడ్‌లైట్ వెలుగుతూంటే మరేమయ్యింది. దొంగ వచ్చాడా! ఎవరొచ్చుంటారు?"

బోలెడు తర్జన భర్జనలు.

అన్ని వినిపిస్తున్నాయి చిన్నకి. వాడికి చాలా ఆనందంగా వుంది. గట్టిగా నవ్వాలనిపిస్తుంది. అమ్మ నాన్నల అవస్థ చూస్తుంటే.

*

పద్మాసనం వేసేసి ఒడిలో పలక పెట్టుకొని అ ఆ లు దిద్దుతున్నాడు చిన్న. వాడి చూపు అక్ష రాల మీద వున్నా మనసక్కడలేదు. ప్రక్కనే కూర్చొని బొమ్మలతో ఆడుకుంటూ అనేక శ్రుతు లతో అనేక రాగాలు పాడుతూంది చంటి.

బొమ్మల మధ్య....చంటి సామంత రాజుల మధ్య రాణిలా కేరింతలు కొడుతోంది గొప్పగా. ఎన్ని బొమ్మలు....దగ్గరకెళ్ళి ఒక బొమ్మ అందుకున్నాడు.

అది కీచుమని అరిచి మీద పడి బొమ్మ లాక్కో బోయింది. దానికందకుండా బొమ్మను ఎత్తి పట్టు కున్నాడు. మరోసారి బొమ్మను లాక్కోడానికి ప్రయత్నించి...లేవబోయి బోర్లా పడిపోయింది. ముక్కు నేలకు గ్రుద్దుకొని వాచిపోయింది. దాని అరుపులకి ఇంటిలోనుంచి రాజారావు, సావిత్రి పరుగెత్తుకొచ్చారు.

విషయం అడక్కుండా తెలుసుకోకుండా.... చిన్నను పట్టుకొని ఎడాపెడా వాయించేశాడు రాజా రావు. సావిత్రి కొడుకును ప్రక్కకు లాగేసింది.... భర్తకు అందకుండా.

అన్ని దెబ్బలు తగిలినా ఏడవలేదు....చిన్న.

వాడి మనసులో ఏం భావాలు చెలరేగుతున్నాయో గాని....వాడి ముఖం మాత్రం గంభీరంగా వుంది. ఎవరు విసిరేశారోగాని, ఆ సాయంత్రానికి చంటి బొమ్మలన్నీ కాలువలో పడి వున్నాయి.

కామెంటరీ వింటూ రేడియో దగ్గర కూర్చు న్నాడు రాజారావు. గవాస్కర్ 96 దగ్గర అర గంట నుంచి వున్నాడు. సెంచరీ చేస్తాడా చెయ్యడా.. చేస్తాడా! మిస్ అవుతాడా....

రాజారావు చెవి రేడియో కంటుకుపోయింది.

చిన్న వచ్చాడు....కొద్దిసేపు నిల్చున్నాడు.... తండ్రి తనవైపు చూస్తాడనుకున్నాడు....చూడలేదు.

"నాకు జ....జ్వరము డాకటరు దగ్గిరికి తీసు కెళ్ళు" వినిపించుకోలేదు రాజారావు. మరోసారి చెప్పాడు చిన్న. లాభం లేకపోయింది. దగ్గరకొచ్చి తండ్రి భుజం పట్టుకొని కుదిపి చెప్పాడు.

అంతలో రేడియోలో గోల....అవుటయ్యేడో తెలియదు. సెంచరీ పూర్తి చేశాడో తెలియదు....

"డాకటరు దగ్గరకు తీసుకెళ్లు..." అరిచాడు చిన్న.

"పో! పో! రాస్కెల్" త్రోసేశాడు కొడుకుని. చిన్న ఆ వూపుకు క్రింద పడిపోయాడు. తన గొడవలో వుండిపోయాడు రాజారావు.

చిన్న లేచాడు. తండ్రి వైపు నిరసనగా చూసి ఇంటిలోనికెళ్లాడు. వంటపనిలో వుంది సావిత్రి వాడిని చూడలేదు. బయటికొచ్చి వరండాలో కూర్చున్నాడు.

పడిపోయేటప్పుడు మోచేయి నేలకు రాసుకు పోయినట్లుంది. చర్మం కొంచెం వూడింది. మంటగా వుంది. ఎటునుంచి వచ్చిందో చంటి దగ్గర కొచ్చింది. తల ప్రక్కకు త్రిప్పుకున్నాడు చిన్న. అది ఊరుకోక గిల్లింది. ఊరుకున్నాడు....మరో సారి గిల్లింది. ఈసారి మోచేతి మీద చర్మం ఊడిపోయిన చోట గిల్లింది.

"అమ్మా...." అని బాధగా మూలిగి.... మెలికలు తిరిగిపోయాడు చిన్న. అది చూసి చప్పట్లు కొడుతూ నవ్వసాగింది చంటి. ఉక్రోషంతో గట్టిగా త్రోసేశాడు వెళ్ళి. ప్రక్కనున్న సైకిలు మీద పడింది. తల మీద దెబ్బ తగిలింది....కీచుమంది. ఇంటిలోనుంచి పరుగెత్తుకొచ్చాడు రాజారావు. తల నుంచి రక్తం కారుతున్న కూతుర్ని చూశాడు. "ఏంరా ఏం చేశావు..." కాల్చేసినట్లు కొడుకుని చూస్తూ అడిగాడు.

"నన్ను గిల్లింది! తోసేశాను!" ఉక్రోషంగా చెప్పాడు.

"రాస్కెల్! రోజు రోజుకి నీ ఆగడం మించిపోతూంది. చంపేస్తాను...." అని మీదికి వెళ్ళబోయాడు రాజారావు.

చుట్టూ చూశాడు చిన్న. దగ్గరలో పలక కని పించింది. అది చేత్తో అందుకొని కసిగా తండ్రికేసి విసిరికొట్టి....ఒక్కదూకున వీధిలోనికి పారి పోయాడు చిన్న. □